శ్రీ లలితా త్రిపుర సుందరీదేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన మోహన్‌నగర్ చిత్తారమ్మ మాత

అమ్మవారికి సమర్పించిన 365 రకాల నైవేద్యాలు

అన్నపూర్ణదేవీ నమోస్తుతే..

సైదాబాద్, అక్టోబర్ 6 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మలక్‌పేట కాలనీ బీ-బ్లాక్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణ దేవీగా అ లంకరించారు. అభిషేకం, కుంకుమార్చన, హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి 365 రకాల నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బచ్చు గంగాధర్, పాల మధుసూదన్ గుప్తా, కోశాధికారి శంకర్, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



జడ్జెస్‌కాలనీ ఫేజ్-1లో నెలకొల్పిన అమ్మవారిని దర్శించుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి , తదితరులు

శ్రీ లలితా త్రిపుర సుందరీదేవీ అలంకరణలో అమ్మవారు..

ఎల్బీనగర్, అక్టోబర్ 6: శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారం అమ్మవారు.. శ్రీ లలితా త్రిపుర సుందరీదేవీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మోహన్‌నగర్ చిత్తారమ్మ దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీదేవీ రూపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే.. రేణుకా ఎల్లమ్మ మాతకు పూజలు నిర్వహించారు. కొత్తపేట ప్రసన్న మహంకాళి దేవాలయంలోనూ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీదేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నాగోల్‌లోని శ్రీ మహంకాళి దేవాలయంలో శ్రీ బాలకృష్ణ శర్మ నేతృత్వంలో శ్రీ చండీ శాక్తా మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారు శ్రీ కృష్మాండ దేవీ అలంకారంలో దర్శనమిచ్చారు. పూజల అనంతరం చండీ హోమం నిర్వహించారు. నిత్య హోమాలతో పాటుగా నిత్య అన్నప్రసాద వితరణ జరుగుతున్నది. న్యూ నాగోల్ కాలనీలో రమేశ్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమం నిర్వహించారు. ఈ హోమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పోచంపల్లి రాజేందర్‌రెడ్డితో పాటుగా పలువురు పాల్గొన్నారు.

కొత్తపేట ప్రసన్న మహంకాళి దేవాలయంలో లలితా త్రిపుర సుందరీ దేవీ రూపంలో అమ్మవారు



బండ్లగూడ చౌరస్తాలో నవదుర్గ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి వద్ద పూజలు నిర్వహిస్తున్న సభ్యులు రవీందర్‌గౌడ్, తదితరులు

కందుకూరు: పులిమామిడి గ్రామంలో దుర్గామాత వద్ద నిర్వహించిన హోమంలో మాజీ వైఎస్ ఎంపీపీ సంధ్యా దామోదర్ గౌడ్, అలాగే.. దన్నారం గ్రామంలో నిర్వహించిన పూజలో వెంకట్‌రెడ్డి, రమేశ్, ప్రవీణ్, తిరుపతిరెడ్డి, వెంకటేశ్, సుధాకర్, అశోక్, రాజుగౌడ్,రాజు, నిర్వాహకులు, భక్తులు

సైదాబాద్ మాతా మైదాన్‌లోని కొలువైన శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో జరిగిన పూజల్లో బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు సునీల్ రెడ్డి, అల్లి శ్రవణ్‌కుమార్, కావేటి మురళి, బర్ల శ్రవణ్‌కుమార్, రవి శంకర్, రవి తదితరులు పూజలు నిర్వహించారు.

ఆర్కేపురంలోని కుర్తాళం పీఠం వారాహీ సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం శ్రీ అన్నపూర్ణ దేవీ అలంకరణలో ఆదిపరాశక్తి ప్రత్యంగిరా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న శక్తినగర్ కాలనీ అధ్యక్షుడు అజయ్, తదితరులు

వనస్థలిపురం, అక్టోబర్ 6 : అభివృద్ధిలో ఆయా కాలనీ సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన శక్తి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అబ్బనగోని అజయ్‌యాదవ్, కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ సంఘాలు ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అనుసంధానంగా ఉండాలన్నారు. తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాదర్, ఉపాధ్యక్షుడు వంగాల రాంరెడ్డి, కోశాధికారి కొత్త కిష్టయ్య, గంజి కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

బాధితురాలికి చెక్కు అందజేస్తున్న జగదీశ్‌యాదవ్

మన్సూరాబాద్, అక్టోబర్ 6: సీఎం సహాయనిధి ద్వార ఎంతోమంది నిరుపేదలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆర్థిక సహాయం అందింపజేస్తున్నారని మన్సూరాబాద్ డివిజన్ మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్ తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి, కాస్మోపాలిటన్ కాలనీకి చెందిన సావిత్రమ్మ ప్రమాదవశాత్తు కింద పడటంతో చికిత్స నిమిత్తం ఆమెను ఎల్బీనగర్, రాక్‌టౌన్‌కాలనీలోని పవన్‌సాయి దవాఖానలో చేర్పించారు. చికిత్స ఖర్చును భరించలేని స్థితిలో ఉన్న కుటుంబసభ్యులు విషయాన్ని జగదీశ్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి తెలియజేసి సీఎం సహాయనిధి ద్వార రూ. 34,500 వేలను మంజూరు చేయించారు. సదరు చెక్కును బాధితురాలు సావిత్రమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..సీఎం సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చిత్రసీమ కాలనీ, న్యూ వెల్ఫేర్ అసోసియేషన్ నెలకొల్పిన అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న సంక్షేమ సంఘం సభ్యులు

బతుకమ్మలలో విద్యార్థులు, అధ్యాపకులు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

ఆర్కేపురం, అక్టోబర్ 6 : సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డి అన్నారు. కొత్తపేటలోని శివానీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రకృతిలోని పూలను దైవంగా కొలిచి బతుకమ్మ పండుగను జరుపుకోవడం తెలంగాణలో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. విద్యార్థులకు చదువు, మానసిక ఉల్లాసంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కళాశాల యాజమాన్యం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొని నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పి.రాంరెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ వెదిరే సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనిత, డైరెక్టర్ ప్రేమ్‌నాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాల కాటికాపరుల సంక్షేమం సంఘం కార్యవర్గం

కందుకూరు, అక్టోబర్ 6 : మాల కాటికాపరుల సంక్షేమం సంఘం మండల కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర నాయకుడు గాదె సత్తయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా తిరుగమల్ల నర్సింహ, ఉపాధ్యక్షుడిగా వేముల మహేశ్, ప్రధాన కార్యదర్శిగా గాదె చెన్నయ్య, కోశాధికారులుగా గాదె శేఖర్, ప్రశాంత్, గౌరవ అధ్యక్షులుగా గాదె లక్ష్మయ్య, పులి రాఘవులు, కార్యదర్శులుగా పులి కరుణాకర్, సుధాకర్, చెన్నయ్య, గాదె దానయ్య, వీరయ్య, సహాయ కార్యదర్శులుగా మండల రాజు, పరశురామ్, మహేందర్, రాములు, సభ్యులుగా చెన్నయ్య, మల్లేశ్, శ్రీకాంత్, ప్రశాంత్, రాజులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాటికాపరుల దహనసంస్కారాలకు రూ. 25వేలు ఇవ్వాలని కోరారు. ఈఎస్ఐ పీఎఫ్, ఆరోగ్య శ్రీ కార్డులను ప్రతి గ్రామంలో ఇవ్వాలని కోరారు. కాటి కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గాదె మల్లేశ్, వర్కింగ్ ప్రసిడెంట్ గాదె కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం

సచివాలయనగర్‌లోని శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దేవస్థానం పాలకవర్గం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

– వనస్థలిపురం, అక్టోబర్ 6

బండ్లగూడ నాగోల్‌లోని శ్రీకాత్యాయినీ దుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నవరాత్రుల్లో 4వ రోజు సందర్భంగా మంత్ర శక్తి పీఠాధిపతులు ఠాగూర్ సూర్యప్రతాప్‌సింగ్ మహరాజ్, ఉప పీఠాధిపతులు ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణులు సుధీర్‌సింగ్, ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ సునీల్‌సింగ్, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ శక్తిసింగ్ మహరాజ్‌లు శాస్త్రోక్తంగా అమ్మవారికి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నాగార్జున హిల్స్ కాలనీ కార్యవర్గం..

బడంగ్‌పేట ,అక్టోబర్ 6: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగార్జున హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా గణేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్, కోశాధికారిగా రాముతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యుల ను ఎన్నుకున్నారు. కాలనీ సమస్యల పై చర్చించారు.

దిల్‌సుఖ్‌నగర్‌లోని సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపాల్ త్రివేణి కాంచన, అధ్యాపకురాళ్లు, విద్యార్థినులు

కళాశాలల్లో బతుకమ్మ వేడుకలు

మలక్‌పేట, అక్టోబర్ 6: తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను దిల్‌సుఖ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. పలు కళాశాలల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకురాళ్లు సంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మలతో ఆడిపాడారు.. దిల్‌సుఖ్‌నగర్‌లోని సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల, ప్రగతి డిగ్రీ కళాశాల, అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాల, అవంతి డిగ్రీ, పీజీ కళాశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

గడ్డిఅన్నారంలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ టి.చిన్నారెడ్డి, అధ్యాపకులు సుకన్య, జయచందర్, విద్యార్థినులు

దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, లెక్చరర్లు

దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపాల్ , డాక్టర్ అప్పారావు, ఏఓ మోహన్‌రావు ,విద్యార్థినులు

అవయవ దానంపై అవగాహన కల్పించాలి

మన్సూరాబాద్: నేత్ర, అవయవ, శరీర దానంపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జైభారత్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, శరీర దానాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఎల్బీనగర్‌లోని జైభారత్ కేంద్ర కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణమూర్తి , జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ ఐ, ఆర్గాన్, బాడీ డొనేషన్ ప్రమోటర్స్ ఆర్గనైజేషన్ కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం, జేఏసీ కోకన్వీనర్ రాంచల్లా, సభ్యులు మల్లారెడ్డి, హన్మంత రావు, అరవింద్‌కుమార్, రజనీ, మల్లికావల్లభ, సుధాకర్, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

శ్రీ ప్రత్యంగీరా అమ్మ వారికి అభిషేకం

శ్రీ ప్రత్యంగీరా భక్త విభాగ్ ది పార్ట్ ఆఫ్ రక్షితి రక్షితః ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మన్సూరాబాద్ ఎంఈ రెడ్డి గార్డెన్‌లో శ్రీ ప్రత్యంగీరా అమ్మవారికి విశిష్ట అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శివస్వామి సంకల్పంతో 108 దక్షిణా మృత శంకములతో 108 మంది దంపతులచే 64 ముఖాల అభిషేకాలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్‌వీ కుమార్, అయిత హేమ, కోటేశ్వరరావు, సంగా జితేందర్, రజనీకాంత్ గుప్తా, రవికుమార్ పాల్గొన్నారు. – మన్సూరాబాద్

ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులకు సన్మానం

మన్సూరాబాద్, అక్టోబర్ 6: కాలనీల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న పారిశుధ్య కార్మికులతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందిని ఆదివారం నాగోల్ డివిజన్, రాక్‌టౌన్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. జలమండలి మేనేజర్ ప్రేమ్‌కుమా ర్, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సీవరేజ్ బోర్డు జేటీఓ అంజిరెడ్డి, హుస్సేన్, విద్యుత్ విభాగం ఏఈ దిలీప్, శానిటేషన్ జవాన్ లక్ష్మ య్య, ఎస్ఎఫ్ఐ కుమార్, పారిశుధ్య కార్మికు లు డేవిడ్, మేరి, స్వప్న, బాలమ్మ, వీరమ్మ, భాగ్యమ్మ, తదితరులను సన్మానించారు. అలాగే.. దసరా పండుగను పురస్కరించుకుని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగు లకు నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ప లువురు ఉద్యోగులు మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న తమ సేవలను కాలనీవాసులు గుర్తించి సన్మానాలు చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధుడు, రిటైర్డ్ డీఎస్‌పీ చంద్రప్రకాశ్‌ను ఏజీఈ 94 ఆధ్వర్యం లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షుడు మణిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి నాగరా జు, సలహాదారులు మోహన్‌రెడ్డి, సంజీవ రెడ్డి, మాజీ అధ్యక్షులు పాల్వాయి రాంరెడ్డి, మాధవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సేవలు అందిస్తున్న ఉద్యోగులను సన్మానిస్తున్న రాక్‌టౌన్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వినోద్‌రెడ్డి , తదితరులు